ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

మంగళవారం 25-11-2025 పేజీలు : 12

# మధ్యాహ్న భోజన కార్మికులకు ఊరట

**వరంగల్, నవంబరు 24:**

చాలీచాలని సొమ్ముతో వంట సరుకులను తెస్తూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న కార్మికుల అవస్థలు కాస్త తీరనున్నాయి. సర్కారు బడుల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్రభుత్వం వంట ధరలు పెంచాలని నిర్ణయం తీసుకోగా విద్యాశాఖ అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెలలో రెండుసార్లు ధరలు పెంచడం ఏజెన్సీ నిర్వాహకులకు మరింత ఊరటనిచ్చింది. పెంచిన ధరలను అమలు చేయాలని కలెక్టర్లు, విద్యా శాఖాధికారులకు సూచించారు. పెరిగిన ధరల ప్రకారం విద్యార్థులకు మరింత రుచికరమైన భోజనం అందించేందుకు అనుకూలంగా ఉంటుందని పలువురు వంట కార్మికులు అంటున్నారు. అయితే వీటిని గతేడాది డిసెంబర్ నుంచి అమలు చేయాల్సి ఉండగా మే 1వ తేదీ నుంచి చేస్తుండడంతో అప్పటి నుంచి చెల్లించేందుకు సిద్ధమయ్యారు. ఒక్కో విద్యార్థికి అయ్యే ఖర్చు 60శాతం కేంద్రం భరించగా 40 శాతం రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ మేరకు నిత్యావసర సరుకులు ధరలు పెరిగి ఆహార నాణ్యత తగ్గుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రకటన ఏజెన్సీలకు కొంత మేర కలిసి వచ్చింది.



**జిల్లాలో 783 పాఠశాలల్లో పథకం**

జిల్లాలోని 783 పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్నారు. జిల్లాలో సుమారు 55 వేలకు పైగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందుతోంది. ఇందులో సుమారు 38 వేలు ప్రాథమిక, సుమారు 17 వేలు ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నట్లు విద్యాశాఖ రికార్డులు తెలుపుతున్నాయి. సుమారు 10 వేలకు పైగా పదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1,566 మంది మధ్యాహ్న భోజన వంట కార్మికులు పనిచేస్తున్నారు. కోడిగుడ్డు బిల్లు సపరేటుగా ఇస్తున్నారు. జిల్లాలో నెలకు సుమారు రూ.కోటి వరకు మధ్యాహ్న బిల్లులు అవుతుంటాయన్న అంచనా ఉంది.

# మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- మెడికల్ క్యాంపును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి
- పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని,గ్రామాలఅభివృద్ధికి ఐక్యత అవసరమని, పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం దుస్తులను కుట్టడంతో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక బలం చేకూరుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలసి సిఎస్ఆర్ నిధులతో రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సామాజిక నీటి శుద్ధి కేంద్రంను, ఉచిత వైద్య శిబిరంను ప్రారంభం, కోటక్ మహేంద్ర వారి సహకారం తో 175 మందికి ఉచిత శిక్షణ ధృవీకరణ పత్రం, ఉచిత కుట్టుమిషన్లు,ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కురేందుల శంకర్,8 మంది ఇతరులకు 9 యూనిట్లు పాడి గేదెలను(ఒక లక్షా నలుబై వేల రూపాయల సబ్సిడితో), ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

మిగతా 2లో...

# తరిగొప్పుల మండలంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విస్తృత పర్యటన



- మండలంలో పలు శాఖలపై కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యక్ష తనిఖీలు
- ఇందిరమ్మ చీరల పంపిణీలో ప్రతి మహిళకు చీరలు అందేలా ఆదేశాలు
- ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఐకేపీ కేంద్రాలకు కలెక్టర్ హెచ్చరికలు

మిగతా 8లో...

# మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- మెడికల్ క్యాంపును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి
- గ్రామాల అభివృద్ధికి ఐక్యత అవసరం
- 175 మంది మహిళలకు ఉచిత శిక్షణ ధృవీకరణ పత్రం,ఉచిత కుట్టు మిషన్ ల పంపిణీ
- పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని,గ్రామాలఅభివృద్ధికి ఐక్యత అవసరమని, పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం దుస్తులను కుట్టడంతో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక బలం చేకూరుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలసి సిఎస్ఆర్ నిధులతో రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సామాజిక నీటి శుద్ధి కేంద్రంను, ఉచిత వైద్య శిబిరంను ప్రారంభం, కోటక్ మహేంద్ర వారి సహకారం తో 175 మందికి ఉచిత శిక్షణ ధృవీకరణ పత్రం, ఉచిత కుట్టుమిషన్లు,ఎస్సీ కార్పొ రేషన్ ఆధ్వర్యంలో కురేందుల శంకర్,8 మంది ఇతరులకు 9 యూనిట్లు పాడి గేదెలను(ఒక లక్షా నలుబై వేల రూపాయల సబ్సిడితో), ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం ములుగు మండలం జంగాలపల్లిలో రూ.20 కోట్ల రూపాయల నిధులతో జంగాలపల్లి నుండి గాంధీ నగర్ రహదారి కి.మీ 0/0 నుండి 17/0,19/5 - 24/ 030 వరకు రోడ్డు అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని,గ్రామాలాభివృద్ధికి ఐక్యత దోహదపడుతుందని, పాఠశాలల్లో యూనిఫాం దుస్తులను కుట్టడంతో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక బలం చేకూరుతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి మహిళల ఆర్థిక అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టిందని, దానిలో భాగంగానే మొట్టమొదటగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులకు మహిళలనే యజమానులుగా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు.భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ భారత దేశానికి చేసిన కృషి పేద ప్రజలకుచేసిన సేవ సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకొని ఇందిరా మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి అనేక విధాలా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధిలో దూసుకుపోవాలంటే గ్రామ ప్రజలలో ఐక్యతగా ఉండాలని,గ్రామాల అభివృద్ధి సాధిస్తేనే దేశం ప్రగతి రథంలో ముందంజలో ఉంటుందని, రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కోరారు.జగ్గన్నపేట గ్రామంలోని ప్రజలకు శుద్ధ మైన త్రాగునీరుఅందించాలనే సదుద్దేశంతో రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సామాజిక నీటి శుద్ధి కేంద్రంను ప్రారంభించడం జరిగిందని,మెడికల్ క్యాంప్ ను గ్రామస్తులుసద్వినియోగం చేసుకోవాలన్నారు.ములుగు ప్రాంత అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. రూ.20 కోట్ల రూపాయల నిధులతో జంగాలపల్లి నుండి గాంధీనగర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.జంగాల పల్లి జంక్షన్ ను రూ.30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, 150 కోట్ల రూపాయలతో టూరిజం విలేజ్ ను,ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ,నర్సింగ్ కాలేజ్ ఏర్పాటు చేస్తున్నామని,ఈ ప్రాంతం రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధి చెందుతుందని దీని ద్వారా వ్యాపార ఉపాధిరంగంగా ఎంతో ఉపయోగపడుతుంది అని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ సందర్భాల్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు అందించే వడ్డీ లేని రుణాలు వారికి ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని అన్నారు. స్వయం ఉపాధిపై జీవనం సాగిస్తూ మరో నలుగురికి ఉపాధి కల్పిస్తున్న మహిళల స్ఫూర్తి కథలు గ్రామస్తులకు వివరించారు.ములుగు గ్రామానికి చెందిన ఒక మహిళ రోజు చేపలను విక్రయిస్తూ అరకొర సంపాదన తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ కుమారుడికి ఏదైనా ఉద్యోగం కల్పించాలని తరచూ కలెక్టర్ కార్యాలయానికి వచ్చేదని,ఆ మహిళకు రూ.10 లక్షల రూపాయల ఫిష్ రిటైల్ యూనిట్ ను మంజూరు చేయగా, రామప్ప సరస్సు వద్ద చేపలను కొనుగోలు చేసి ఆ వెహికిల్ ద్వారా అనేక ప్రాంతాలలో చేపలతో చేసిన వివిధరకాల చేపలవంటకాలు అమ్ముతూ రోజు రూ.8 వేల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకుంటుందని అన్నారు.ఆ యూనిట్ ద్వారా తమ కుమారుడికి కూడా ఉపాధి అందుతుందని, ఇందిరా మహిళాశక్తి ద్వారా ఇలా అనేకమంది మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని చరిత్రను తిరగరాస్తు ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి,ఏపిఎం శ్రీనివాసరావు, రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్,కోటక్ మహేంద్ర ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాల నిర్మూలన పై పాఠశాల విద్యార్థులకు అవగాహన

**బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత**

**డి సి పి యు శ్వేత**



**రాయపర్తి నవంబర్ 24 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాయపర్తి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరభద్ర శర్మ అధ్యక్షతన బాల్య వివాహ నిర్మూలన పై సోమవారం పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీ సీ పి యు శ్వేత మాట్లాడుతూ బాల్య వివాహల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించి నారు.టోల్ ఫ్రీ నెంబర్స్ 1098,181,14567,1930 గురించి తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలన చట్టం గురించి తెలియజేయడం జరిగింది. పోక్సో యాక్ట్ మరియు నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించితెలియజేశారు.మరియు బాల్య వివాహాల నిర్మూలించడంగురించివివరించారు.ఈకార్యక్రమంలోపాఠశాల,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు సిఈ శ్రీ ప్రకాష్ అభినందనలు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్24ః**
మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు చెందిన పలువురు ఉద్యోగులు క్రీడల్లో తమ సత్తా చాటారు.కోల్ ప్లాంట్ సర్కిల్ కు చెందిన కుమారస్వామి ఏడిఈఇంటర్ డిస్ట్రిక్ట్ మాస్టర్స్ ఫ్రీ స్టయిల్ స్విమ్మింగ్ పోటీల్లో 100 మీటర్లు 200 మీటర్లు 3వ స్థానం స్వంతం చేసుకుని మెడల్ సర్టిఫికెట్ ను సాధించారు, అలాగే అదే సర్కిల్ కి చెందిన కొలిపాక శ్రీనివాస్ ఏడిఈ వరంగల్ లో నిర్వహించిన ట్రై సిటీ రన్ లో హాఫ్ మారథాన్ 21.1 - 2 గంటల్లో పూర్తి చేయగా , ఓ అండ్ ఎమ్ -1 చెందిన పగిళ్ళ శ్రీను 10 కిలోమీటర్లు 54 నిమిషాల్లో,అలాగే కాట%శీ% రవి ఏ డి ఈ , కృషివల్ ,సాయికృష్ణ,స్రవంతి, మనోజ్ఞ, నజియా , మానస ఏఈ లు 5 కిలోమీటర్లలో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాశ్ వారిని అభినందించారు. అలాగే క్రీడలు ఒత్తిడిని దూరం చేసి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, అందరూ పౌష్టిక ఆహారం తీసుకొంటూ ఆరోగ్యం గా ఉండాలని వారు ఆకాంక్షించారు, అలాగే కే టి పి పి ఉద్యోగులంతా సంస్థ కోసం కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో టీజీపిఈఏ నాయకులు సంతోష్, పుట్ట తిరుపతి, నరేష్, రాజ్ కుమార్, నర్సయ్య,వంశీ, భాస్కర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టుల ధర్నా

**ఇళ్ల స్థలాల కోసం గత 3 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు**

**దీక్షా శిబిరం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు జర్నలిస్టుల నిరసన.. ర్యాలీ....ధర్నా**

**మద్దతు తెలిపిన పలు జర్నలిస్టు సంఘాలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు**

**వెంటనే ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్**

**సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,నవంబర్ 24:**
గత ప్రభుత్వ హయాంలో పట్టాలిచ్చిన 37 మంది జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి...దీనిలో భాగంగా సోమవారం జర్నలిస్టులు దీక్ష చేస్తున్న స్థలం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు... కలెక్టర్ ఇచ్చిన పట్టాలు చెల్లవ అంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు...ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ.. ప్రతి క్షణం ప్రజా సమస్యలను ప్రపంచానికి తెలియజేసే జర్నలిస్టులకే అన్యాయం జరుగుతే ఎలా అంటూ ప్రశ్నించారు..రెండు సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం అధికారుల చుట్టూ, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగి.. విసిగి వేసారి చివరికి రిలే దీక్షలకు కూచున్నట్లు జర్నలిస్టులు తెలిపారు.. అనంతరం అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ కు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు.**మద్దతు తెలిపిన ప్రజాసంఘాలు, జర్నలిస్ట్ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు,రాజకీయ పార్టీలు...** జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో 37 మందికి పట్టాలు అందించడం జరిగిందని వాటికి తక్షణమే స్థలాలు కేటాయించాలని పట్టాలు పొందిన జర్నలిస్టులు కలెక్టర్ కార్యాలయం వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మూడో రోజు పలు ప్రజాసంఘాల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు..సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రపంచానికి తెలియజేసే జర్నలిస్టు లు, తమకు ఇచ్చిన పట్టాలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పోరాటం చేయడం దురదృష్ట కరమని ప్రజా సంఘాల నాయకులు అన్నారు..జర్నలిస్టులుచేసేపోరాటంలోముందుంటామన్నారు..ఇపఎటికైనా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు స్పందించి 37 మంది జర్నలిస్టులకు న్యాయం చేయాలన్నారు...మద్దతు తెలిపిన వారిలో బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ , బీసీ రాజ్యాధికార పార్టీ, టీఆర్పీ, టిడిపి,సీపీఐ,%ఎజూఎ, ఎజూఅ ఎశ్రీ% న్యూ డెమోక్రసీ, ఏ ఐ ఎస్ ఎఫ్ , %×చీఖజ%, కురుమ సంఘం నాయకులు, %ఱూా% పార్టీ నాయకులు, జిల్లాలో ఉన్న జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టు లు , టి.ఎన్.జీ.ఓ సంఘం నాయకులు పాల్గొన్నారు..సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్..జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ సంఘీభావం ప్రకటించారు..జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తనన్నారు..జర్నలిస్టుల సమస్యను పరిష్కరించే విధంగా వారి పక్షాన నిలబడతానన్నారు.

# బిఆర్ అంబేద్కర్ సందేశం నేటి భారత సమాజానికి ఆదర్శం

**అంశంపై విద్యార్థులకు వ్యాసరచన -విద్యార్థులకు వ్యాస రచన పోటీలు**

**బహుమతి ప్రధానం**



**రాయపర్తి నవంబర్ 24, ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల విద్యార్థులకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ .బాబు జగ్జివన్ రామ్.మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే నిర్వహణ కమిటీ ఆద్వర్యంలో రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు బి ఆర్ అంబేద్కర్ సందేశం నేటి భారత సమాజానికి ఆదర్శం అనే అంశంపై స్థానిక జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. . ఈ పోటీలో తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచిన స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదవ తరగతి విద్యార్థి షకీరా ప్రథమ బహుమతి దక్కించుకోగా ద్వితీయ బహుమతి ఊకల్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి బి. విష్ణు,తృతీయ బహుమతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని రతన్ జ్యోతి గెలుపొందారు. కన్సలెన్సేషన్ విద్యార్థులు మహాత్మా హై స్కూల్ శివకృష్ణ, సోషల్ వెల్ఫేర్ విద్యార్థిని షాలిన్ పాల్ , అను , ఊకల్ స్కూల్ నరేందర్ రాయపర్తి స్కూల్ రాహుల్ షఫ్రీన్ వారికి నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాయపర్తి హైస్కూల్లో బహుమతి ప్రధానోత్సవం చేయనున్నారు. ఈ నిర్వహణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న అయిత మల్లేష్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాంబాబు



**రఘునాథపల్లి, నవంబర్ 24 ( ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం రఘునాథపల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు విచ్చేసి మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయంలో ఆడబిడ్డలకు చీర సారె పెట్టడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం కోటి మంది మహిళల కళ్ళల్లో ఆనందం నింపేందుకు,స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళ సభ్యులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుంది అని అయన అన్నారు.ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి డ్వాక్రా సంఘాలకు లక్ష రూపాయల వడ్డీ లేని రుణం అందించడం జరిగింద న్నారు.అదేవిదంగా స్వయం సహాయ సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తూ కాంటీన్ లు పెట్టించి వ్యాపారంలో సైతం మహిళలు రాణించి,డ్వాక్రా సంఘం సభ్యులు ఆర్థికంగా ఎదగడానికి స్వయం ఉపాధి పథకాలు మహిళలకు ఎంతో దోహదం చేస్తాయని అయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మణికంఠ( అజయ్) తహసీల్దార్ ఫణి కిషోర్,ఎంపీ డీవో గార్లపాటి శ్రీనివాసులు,ఎస్సై దూదిమెట్ల నరేష్,ఐకేపీ ఏపీఎం ఎల్ల స్వామి,సీసీలు రీనవతి, భాగ్యలక్ష్మి, సరోజినీ యాదగిరి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మాజీ ఎంపీటీసీ పెర్నె ఉష -రవి,కాంగ్రెస్ జిల్లా నాయ కులు గాదె మహేందర్ రెడ్డి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యూత్ నాయ కుడు నీలం యువరాజ్, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మహ్మద్ భాషు మియా, మండల నాయకులు మహ్మద్ ఇబ్రహీం పాష ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి రవి,యాద రాములు మహిళలు పాల్గొన్నారు .

# 25 లక్షల తో నిర్మించిన నూతన ద గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్24:**
గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అడిషనల్ కలెక్టర్ నవీన్ రెడ్డి,తాసిల్దార్ సత్యనారాయణ,ఎంపీడీవో నాగరాజ్,ఎస్సై రేఖ అశోక్,పిఎసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మహిళా స్వయం సహాయక సంఘాలకు చీరల పంపిణీ

**పర్వతగిరి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):** ఇందిరా మహిళా శక్తి అనే ఒక భారత దేశ ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ఆశయాల అనుసంధానంలో ఇందిరా మహిళా శక్తి మహిళా స్వయం సహాయక సంఘం అక్క చెల్లెలకు సి ఎం రేవంత్ రెడ్డి కానుకగా ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తొర్రి కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి మధుకర్ రావు, వర్ధన్నపేట సీనియర్ నాయకురాలు మరియు ఇందిరమ్మ కమిటీ మెంబర్ తొర్రి పద్మ కుమార్ యాదవ్, బూత్ కన్వీనర్లు ధోని సంపత్, మాసాని భాస్కర్, మంద రాజు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ మంకాల శ్రీనివాస్, శ్రీనగర్ గ్రామపతి అధ్యక్షులు గరికపాటి రామారావు, మూడెత్తుల తండా గ్రామ పార్టీ అధ్యక్షులు యాకు, శ్రీనగర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు



మరియు మండల సమైక్య సీసీలు, ఏనుగల్ గ్రామ సీఏ లు, కార్యదర్శులు, అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలలో రాణించాలి

**-ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి నవంబర్ 24 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోస్థానిక యువశక్తి యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు సోమవారం యువశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులకు ఫౌండేషన్'ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ ను పంపిణి చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కిట్ ను యూత్ సభ్యులకు అందించిన రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి మండల పార్టీ నాయకులు పెరటి యాదవ రెడ్డి, గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య,



గుడెల్లి వెంకటయ్య, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, బాధ సుధాకర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారూ.

# పల్లె దవాఖానాలను ప్రజలకు అందుబాటులోకితీసుకురావాలి

**తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందించిన టిఆర్ఎస్ నాయకులు**

**రాయపర్తి నవంబర్ 24 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని పలు పల్లె దవాఖాన లలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొంత ఫర్నిచర్ సామాగ్రి ను ఇవ్వడం వల్లన కొన్ని పల్లె దవాఖాన లను మూసి వేయడం జరిగింది. గత ప్రభుత్వంలో మంజూరు అయిన పల్లె దవాఖాన ల నిర్మాణం పూర్తి అయిన ప్రజల అవసరాల నిమ్మిత్తం తొందరగా అందుబాటులోకి తేవాలని సోమవారం రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతి పత్రం ఇచ్చిన బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లో గత ప్రభుత్వం హయాంలో 11 పల్లె దవాఖాన మంజూరు అయ్యి నిర్మాణం పూర్తి చేసుకొని ఉన్న, స్థానిక ప్రజల అవసరాలకు అందుబాటులో లేవు కావున ఇప్పటికి అయిన మీరు కలెక్టర్



దృష్టికి తీసుకోని పోయి తొందరగా గ్రామాలలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని తహసీల్దార్ కి వినతి పత్రం ఇచ్చినరాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు మునవత్ వెంకన్న, ముద్రబోయిన సుధాకర్, సంకినేని ఎల్లస్వామి, జగన్, తాళ్లపెల్లి కుమార్, బాపిరెడ్డి, కర్ణాకర్ రెడ్డి, చందు లక్ష్మన్, కప్పల రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మేడపల్లి గొల్లపల్లి పాఠశాలల్లో కిశోర రక్ష ఆరోగ్య పరీక్షలు

**మేడపల్లి వైద్యాధికారి డాక్టర్ జ్యోతి**

**నల్లబెల్లి/ నవంబర్ 24 (ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండలం మేడపల్లి జెడ్పిహెచ్ఎస్ మరియు ఎంపిపిఎస్ గొల్లపల్లి పాఠశాలల్లో సోమవారం మేడపల్లి వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో కిశోర రక్ష కార్యక్రమం కింద సమగ్ర ఆరోగ్య పరీక్షలను వైద్య విభాగం విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మొత్తం 120 మంది విద్యార్థుల్లో 85 మందికి జనరల్ హెల్త్ స్క్రీనింగ్, బ్లడ్ గ్రూపింగ్, హీమోగ్లోబిన్ పరీక్షలు, విజన్ టెస్టింగ్ వంటి సేవలను అందించాము. 35 మంది



విద్యార్థులు గైర్హాజరయ్యారు. కిశోర వయసు పిల్లల్లో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స, పోషకాహార సలహాలు అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన పెంచే దిశగా ఇలాంటి కార్యక్రమాలు మరింత బలోపేతం చేయనున్నట్లు డాక్టర్ జ్యోతి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, హెల్త్ ఎడ్యుకేటర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# చీరలు పంపిణీ చేసిన సీతక్క



**కన్నాయిగూడెం నవంబర్ 24( ప్రజా జ్యోతి):** సోమవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లో రైతు వేదికలో మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం కన్నాయిగూడెం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 102 సంఘాలకు 6 కోట్ల 47 లక్షల 55 వేల రూపాయల ఋణాల పంపిణీ చెక్కును మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం కన్నాయిగూడెం మండల పరిధిలోని 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపి డి ఓ, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జయరాం తండా (ఎస్)' లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**-ఆర్ఎస్ మండల నాయకులు**

**రాయపర్తి నవంబర్ 24 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (ఎస్ )గ్రామంలోబీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల ఎన్నికలలో



బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని నిర్ణయించారు .ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ ఇంచార్జి గూబ అశోక్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ద

# యూనిట్ మార్చ్ కి రాయపర్తి యువకుడు ఎన్నిక

రాయపర్తి నవంబర్ 24 ప్రజా జ్యోతి:సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం దేశమంతా నిర్వహిస్తున్న యూనిట్ మార్చ్ కు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన పెండ్యాల గణేష్ ఎన్నికయ్యారు బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఆదివారం హైదరాబాదులోని బిజెపి స్టేట్ ఆఫీస్ నుండి యూనిట్ మార్చ్ ప్రారంభమై నాగపూర్. బైతులు. ఇండోర్. మీదుగా గుజరాత్ లోని ఐక్యత



విగ్రహం వద్ద ముగుస్తుంది అన్నారు. జిల్లా నుండి తనను ఎంపిక చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ అన్న కు. బిజెపి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్. లేగ రామ్మోహన్ రెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి. భాగాల నవీన్ రెడ్డి కి. బిజెపి రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్. కి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగందుల శ్రావణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# యువత కు క్రికెట్ కిట్లను పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి నవంబర్ 24 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోస్థానిక యువశక్తి యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు సోమవారం యువశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులకు ఫౌండేషన్'ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ ను పంపిణి చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కిట్ ను యూత్ సభ్యులకు అందించిన రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి మండల పార్టీ నాయకులు పెరటి యాదవ రెడ్డి, గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, గుడెల్లి వెంకటయ్య, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, బాధ



సుధాకర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారూ.

# ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ

**అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుక దేవి**

**రాయపర్తి నవంబర్ 24 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లారాయపర్తి మండలంలోనీ గ్రామాలలోఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండలంలో 40 గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం ప్రతి మహిళకు 18సం రాలు పైబడిన అందరికీ స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్లకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుకాదేవి ఏపీఎం రవీందర్, సీసీ లు గ్రామ పెద్దలు గ్రామ సంఘం ప్రతినిధులు మహిళా సంఘాల ప్రతినిధులు మరియు వివోఏలు పాల్గొనడం జరిగింది.



# వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు




**చిట్యాల ( ప్రజా జ్యోతి ) నవంబర్ 24,.**
వందేమాతరం జాతీయ గేయం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్మారకోత్సవాల భాగంగా మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ప్రఖ్యాత బెంగాలీ సాహితీవేత్త శ్రీ బంకించంద్ర చటర్జీ రచించిన జాతీయ గీతం "వందేమాతరం"ను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గళమెత్తి గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య సమరంలో ప్రజలకు స్ఫూర్తిదాయకంగా మారి, దేశవ్యాప్తంగా ఉద్యమాలకు ప్రేరణనిచ్చిందని తెలిపారు. "వందేమాతరం కేవలం ఒక గీతం కాదుబీ ఇది భారత మాత పట్ల ప్రేమను, గౌరవాన్ని, ఐక్యతను వ్యక్తం చేసే ఒక మహోన్నత మంత్రం అన్నారు.2025 నవంబర్ 7 నుండి వచ్చే సంవత్సరం పాటు వందేమాతర స్మారకోత్సవాలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాలు యువతలో దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. వందేమాతరం గీతం భారతీయులలో జాతిగౌరవాన్ని పెంపొందించే శక్తి అని అన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడే ఐకమత్యం నింపిందని వివరించారు.భారతదేశం అనేక భాషలు, కులాలు, మతాలతో ఉన్న దేశం అయినప్పటికీ, వందేమాతరం గేయం ప్రజలందరినీ ఒక తీరులో కలిపిన అపూర్వ గీతం అని కొనియాడారు.అన్ని వర్గాల ప్రజల హృదయాలను ఏకం చేసి, దేశ ఐక్యతను బలపరిచిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. విద్యార్థుల్లో దేశభక్తి, సమాజానికి సేవ చేయాలనే భావన జాతీయ భావాన్ని బలపరిచేందుకు వందేమాతరం వంటి స్ఫూర్తిదాయక గేయాలు తరతరాలకు మార్గదర్శకాలు అవుతాయని అన్నారు.కార్యక్రమంలో నాయకులు చెక్క నరసయ్య మండల మొగిలి గజనాల రవీందర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాలరాజు ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య జిల్లా కార్యదర్శి సుదగాని శ్రీనివాస్, నాయకులు సురేష్ మల్లేష్ టేకుమట్ల మండలాధ్యక్షుడు నాగరాజు రాకేష్ అశోక్ చారి నగవత్ పూర్ణ సారంగ పని అశోక్ చింతల రాజేందర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మండల కాంగ్రెస్ నాయకులు**

**రాయపర్తి నవంబరు 24 ప్రజా జ్యోతి:**
పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని రెడ్డి టిపిసిసి



ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకుఅర్హులైన ప్రతి ఒక్కరికి మహిళా శక్తి ఇందిరమ్మ చీరలు సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోనీ గ్రా మ ప ం చా య ి తీ కార్యాలయంలోతెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది,మహిళ స్వయం సహాయక సంఘాల మహిళలతో పాల్గొని అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన రాయపర్తి మండల తహసిల్దార్ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ నాణ్యత గల చీరలు అందించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మహిళలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. మహిళా సాధికత కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంతోనేసాధ్యమనిఆకాంక్షిస్తున్నట్లుతెలిపారు..ఈకార్యక్రమంలో ..సీఏలు:- శ్రీలత,ఎండీ.హసీనా,పుష్ప,మయూరి,అనిత,జలజ,సంధ్య, యాకయ్ మాజీ ప్రజా ప్రతినిధులు, మరియు,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్, తాజా మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమ్మద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఆపన్నహస్తం


**బుర్ర రమేష్ గౌడ్ కుటుంబానికి సాంత్వన**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, నవంబర్ 24.**సామాజిక జీవితంలో



రాజకీయ నాయకుల పాత్ర కేవలం పదవులకు, అధికారానికి మాత్రమే పరిమితం కాకుండా, కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడటంలోనే వారి నిజమైన నాయకత్వం మానవత్వం వెల్లడవుతాయి. తాజాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ విషయంలో ఎమ్మెల్సీ మాజీ ఉపసభాపతి మధుసూదనాచారి ప్రదర్శించిన చొరవ మానవీయ కోణం. అలాంటి సందర్భాల్లోనే ఒక నేత విలువను చాటిచెబుతుంది.జిల్లా స్థాయి నేతగా ప్రజా సేవకుడిగా మంచి గుర్తింపు ఉన్న బుర్ర రమేష్ గౌడ్ ఇల్లు అకస్మాత్తుగా జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమై, తీవ్ర నష్టానికి గురైంది. ఆస్తి నష్టం కంటే కూడా ఒక కుటుంబం కళ్ళ ముందు తమ కష్టార్జితం అవసరాలు కాలిపోవడం తీరని మనోవేదనకు గురి చేస్తుంది. ముఖ్యంగా విలువైన 3 లాప్‌టాప్‌లు కాలిపోవడం అనేది నేటి డిజిటల్ యుగంలో ఆ కుటుంబానికి వారి పిల్లల చదువులకు ఎంత పెద్ద లోటు అనేది ఊహించవచ్చు.ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే, ఎమ్మెల్సీ మధుసూదనాచారి హైదరాబాద్ సన్ సిటీలోని రమేష్ గౌడ్ నివాసానికి హుటాహుటిన చేరుకుని, వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం అభినందనీయం. సాధారణంగా నేతలు ఎన్నికల సమయంలోనో సభల కోసమో ప్రజల వద్దకు వస్తారు. కానీ, వ్యక్తిగత కష్టం వచ్చినప్పుడు, ఆదుకోవడానికి రావడం అనేది కేవలం రాజకీయ ధర్మాన్ని మించిన మానవతా ధర్మం. చారి సాబ్ కేవలం మాటలతో పరామర్శించకుండా వివరాలు అడిగి తెలుసుకోవడమే కాక కాలిపోయిన లాప్‌టాప్‌ల స్థానంలో వారి అబ్బాయికి తక్షణమే కొత్త లాప్‌టాప్‌ను అందించారు. ఇది ఒక చిన్న సహాయం కావచ్చు, కానీ నిరాశలో ఉన్న ఆ కుటుంబానికి, విద్యార్థికి ఇది ఎంతటి భరోసా ఇచ్చే నిర్ణయమో.? ఈ సందర్భంగా మధుసూదనాచారి గారు చేసిన ప్రకటన బుర్ర రమేష్ గౌడ్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం.. ఆయన ప్రజాబంధుత్వాన్ని, తన సహచర నాయకుల పట్ల ఆయనకున్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. ఈ సంఘటన రాజకీయాలకు అతీతంగా మనుషుల మధ్య ఉండాల్సిన పరస్పర సహకారానికి, ఆపత్కాలంలో ఆదుకునే గుణానికి ప్రతీకగా నిలుస్తుంది.కష్టాల్లో తోడుగా నిలిచే నాయకుడిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఈ చర్య, ఇతరులకు ఆదర్శంగా నిలవాల్సిన అద్భుతమైన ఉదాహరణ. ప్రజా సేవకుడిగా ఆయన పాత్రకు మరింత గౌరవాన్ని విలువను పెంచింది.

# మహిళల వ్యాపార అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు : మంత్రి సీతక్క



ప్రజాజ్యోతి ఉమ్మడి రేగొండ నవంబర్ 24:
మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి.. వారు వ్యాపార రంగంలో రాణించేలా వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్లు పంచాయతీరాజ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని గవర్నమెంట్ హైస్కూల్ గ్రౌండ్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళల అభ్యున్నతే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృఢ సంకల్పంతో మహిళలకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అద్దె బస్సులకు యజమానులను చేయడం, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ లాంటి ఎన్నో కార్యక్రమాలను వారిని ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. ఇందిరాగాంధీ చేసిన అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దేశ ప్రగతి, పేదల అభ్యున్నతి కోసం ప్రాణాలర్పించిన మహనీయురాలు ఇందిరాగాంధీ అని ఆయన కొనియాడారు. ఆమె ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసినా దేశ సమగ్రత, సమైక్యత కోసం కఠిన నిర్ణయాలు తీసుకున్నారని వెల్లడించారు. ఇందిరమ్మ పాలనే ఆదర్శంగా పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలునిర్వహిస్తున్నట్లుతెలిపారు. **జగ్గయ్యపేటలో..** మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే జీఎస్సార్ జగ్గయ్యపేట గ్రామంలో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.20 లక్షలతో రామగుండాలపల్లి రోడ్డులో కొత్తగా నిర్మించిన పంట పొలాలకు వెళ్లే ఆయకట్టు రోడ్డును ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన స్మశాన వాటికకు వెళ్లే రోడ్డు ప్రారంభించారు. ఇటీవల కరెంట్ షాక్ కు గురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్త తనుగుల మల్లయ్య ను ఎమ్మెల్యే పరామర్శించారు. **కొత్తపల్లిగోరిలో..** గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. **రేగొండలో..** రేగొండ మండల కేంద్రంలోని గుడ్ లైఫ్ స్కూల్ గ్రౌండ్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. ఇందిరాగాంధీ చేసిన అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చెప్పారు. **సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..** కొత్తపల్లిగోరి మరియు రేగొండ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 28 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.8,88,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నవంబర్ 26 తేదిన రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరపాలి

**-అంబేద్కర్ యువజన సంఘము అధ్యక్షుడు శనిగరపు రాజేందర్**



గణపురం ప్రజాజ్యోతి నవంబర్24:
గణపురం మండలం కేంద్రంలో అంబేద్కర్ భవనం వద్ద అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని గ్రామస్థాయి నుండి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరపాలని ప్రపంచ జ్ఞాని భారతరత్న ఆధునిక భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు విగ్రహాలకు గ్రామాలలో పూలమాలలు వేసి ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని పార్టీలకతీతంగా యువజన సంఘాలు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు యువత వారు కల్పించిన స్వేచ్ఛ హక్కులను గుర్తు చేసుకుంటూ ఘనంగా నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్ సైదులు కామెడీ సినీనటులు ఇంజపెల్లి శ్రీనివాస్ బీఎస్పీ భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మేకల ఓంకార్ మండల నాయకులు చిలువేరు ఉదయాకర్ ఇంజ పెల్లి రవికుమార్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన

**టీఆర్పి జిల్లా అధ్యక్షుడు కౌటాం రవి పటేల్**



గణపురం ప్రజాజ్యోతి నవంబర్24: .
భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన జంగిలి శ్రీనివాసరావు తల్లి మరణించగా అక్కడికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ టిఆర్పి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెండెల సంపత్ జిల్లా నాయకులు ఇనుకాల ప్రణయ్ రాజ్ గండు కరుణాకర్ ప్రణీత్ లు పులు వేసి ఘననివాలులు అర్పించారు.

# ప్రతి గుత్తి కోయ గుడాల్లో సోలార్ విద్యుత్, బోర్ వెల్స్ ఏర్పాటు చేస్తాం

**అడవికి హాని కలిగిస్తే కఠిన చర్యలు**

**రిలయబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ఏటూర్ నాగారం నవంబర్ 24 ప్రజా జ్యోతి :
ప్రతి గుత్తి కోయ గుడాల్లో సోలార్ విద్యుత్, బోర్ వెల్స్ ఏర్పాటు చేస్తామని , అటవీ ప్రాంతంలో నివసించే వారు అటవీకి హాని కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ఏటూరు నాగారం మండలం లోని బుటారం గుత్తి కోయ గూడెంలో రిలయబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సహకారం తో చింతలపాడు, గుండంగా వాయ్, గంటలకుంట ల గుత్తి కోయలకు 208 బ్లాంకెట్స్, స్వెటర్లను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రిలయబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సహకారం తో చింతలపాడు, గుండంగా వాయ్, గంటలకుంట ల గుత్తి కోయలకు 208 బ్లాంకెట్స్, స్వెటర్లను అందించడం జరిగిందని అటవీ ప్రాంతాలలో నివసించే గుత్తి కోయలకు సేవ చేయాలని ఆలోచనతో ముందుకు వచ్చిన ట్రస్ట్ వారిని మంత్రి ప్రశంసించారు. గుత్తి కోయ గుంపులలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి ఈ ప్రాంతాలలో సోలార్ విద్యుత్ దీపాలను, బోర్లు వేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో రూపొందిస్తుందని తెలిపారు. అటవీ మధ్య ప్రాంతంలో ఉండే గుత్తి గుంపు ఆదివాసీలు ఇకపై ఎవరూ కూడా అడవిని హరించకూడదని దానికి మీరే సంరక్షకులుగా ఉంటూ అడవి తల్లితో ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ భవన్ లో జరిగే టిఎన్జీఓస్ సమావేశానికి ఉద్యోగులు హాజరుకావాలి

**- ఉద్యోగుల సమస్యల సాధన సభ పోస్టర్ ఆవిష్కరణ**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ఈనెల 28 శుక్రవారం హన్మకొండ అంబేద్కర్ భవన్ లో టిఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేన్ ముజీబ్ అధ్యక్షతన ప్రభుత్వ ఉద్యోగుల,పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి జరగబోయే సమావేశానికి అధిక సంఖ్యలో ఉద్యోగులు తప్పనిసరిగా హాజరై సభను విజవంతం చేయాలని టిఎన్జీ ఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్య పిలుపునిచ్చారు.ములుగు జిల్లా కేంద్రంలోని టిఎన్జీఓస్ భవన్ లో అన్ని డిపార్ట్మెంట్ ఉద్యోగులు,పెన్షనర్లు,టిఎన్జీ ఓస్ అధ్యక్షుడు పోలు రాజు ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి వచ్చిన హన్మకొండ జిల్లా టిఎన్జీఓస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రామ్ కిషన్,భూపాల పల్లి జిల్లా అధ్యక్షుడు బూరుగు రవికుమార్ లో సమక్షంలో ఉద్యోగుల సమస్యల సాధన సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఉద్యోగుల సమస్యలు చాలాకాలం నుండి పెండింగ్ ఉన్నాయని అన్నారు.వాటిలో ముఖ్యంగా 2023 నుండి పిఆర్సీ,5 డిఏ లు పెండింగ్,ఈహెచ్ఎస్ అమలు చేయకపోవడం,
సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను అమలుపరచకపోవడం, పంచాయతీ కార్యదర్శుల సమస్యలు,కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు,అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు,ఇలా అనేక సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోవడం వలన ఉద్యోగులకు అనేక రకాలుగా నష్టపోతున్నారని అన్నారు. అందుకు నేడు ఉద్యోగులు అంతా కలిసి సమస్యలను



సాధించుకొనేలా పోరాటాల స్ఫూర్తితో ఉద్యోగుల సమస్యల సాధన సభను వచ్చే శుక్రవారం హన్మకొండ అంబేద్కర్ భవన్ లోఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సమవేశానికి టిఎన్జీఓస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి మేడి చైతన్య,వరంగల్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి దశరధ రామారావు,రాష్ట్ర భాద్యులు రామునాయక్, బింగి సురేష్,లక్ష్మి ప్రసాద్, పుల్లూరు వేణుగోపాల్, అసోసియేట్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ రెడ్డి,ప్రదీప్, సరిత,అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు సునీత,మువిన్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య లాల్ నాయక్,సాదిక్,శ్రీవాణి, జసింత,గుగులోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-9 కోట్ల 50 లక్షల రూపాయలు రుణాలు 152 సంఘాలకు పంపిణీ**

**-17 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ**

**-మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ**

**-మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.**

**ఏటూర్ నాగారం నవంబర్ 24 ప్రజా జ్యోతి :**
ఏటూరు నాగారం మండలం లోని గిరిజన భవనం లో సోమవారం మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.అనంతరం ఏటూరు నాగారం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 152 సంఘాలకు 9 కోట్ల 50 లక్షల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు.అనంతరం ఏటూరు నాగారం మండల పరిధిలోని 17 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, జగదీశ్వర్.ఎంపి డి ఓ, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న. చిటమట రఘు.గుడ్ల దేవేందర్.ఎర్రబెల్లి మనోజ్.వసంత శ్రీనివాస్.గంపల



శివ కుమార్.వావిలాల నరసింహారావు.వావిలాల చిన్న ఎల్లయ్య. చెన్నూరిబాలరాజు.పడిదలహనుమంతు.గోపాల్.అక్షిత్.సాయి.కిషోర్.రంజిత్.ముజమిల్.శ్రీనివాస్. లక్కీ. గద్దల నవీన్. గౌస్ .మహిళా నాయకులు రాధిక. భాగ్య. అరుణ. ఉదయ్ . లక్ష్మి.సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**ప్రజాజ్యోతి రేగొండ నవంబర్ 24:**
భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలతో వెళ్తున్న టాటా ఏసీ వాహనం ఈరోజు రాయపల్లి గ్రామ శివారులో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడి హన్మకొండ లోని ఆదిత్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న దమ్మన్నపేట గ్రామానికి చెందిన సిద్ధ రాధ - కుమారస్వామి దంపతులను ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును వారి కుమారుడు సిద్ధ కరుణాకర్ ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.

# ఉద్యోగుల సమస్యల సాధన సభను విజయవంతం చేయండి

**- టియన్జిఓస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్**

**- ఉద్యోగుల సాధన సభ పోస్టర్ ఆవిష్కరణ**



**వరంగల్ సిటీ, నవంబర్ 24(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సాధన సభను విజయవంతం చేయాలని టియన్జిఓస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలో మీడియా సమావేశంలో నాయకుల ఆధ్వర్యంలో ఉద్యోగుల సాధన సభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ వారు మాట్లాడుతూ టీయన్జిఓస్ యూనియన్ ఉద్యోగ, పెన్షనర్ ల సమస్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన సాయంత్రం 4 గంటలకు హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏండి ముజిబ్ హుస్సేన్ లతో పాటు 33 జిల్లాల అధ్యక్షు, కార్యదర్శి లు హాజరవుతున్నారని, ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించి అనేక సమస్యల పరిష్కారానికి ఈ సభ వేదికగా మారుతుందని, ఈ సమావేశంను జిల్లా ఉద్యోగులు, పెన్షనర్ లు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు , అంగన్వాడీ ఉద్యోగులు, పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగుల ఐక్యతను చాటి మన ఉద్యమ స్ఫూర్తి మిగతా జిల్లాలకు ఆదర్శంగా ఉండి మన సమస్యలను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు హేమ నాయక్, ఉపాధ్యక్షులు దుర్గారావు, గడ్డలు రాజు, రమాదేవి, సిటీ అధ్యక్షులు శంకేషి రాజేశ్, తాలుకా యూనిట్ అధ్యక్ష కార్యదర్శిలు, వివిధ శాఖల నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ

**ప్రజాజ్యోతి న్యూస్/నవంబర్ 24 తరిగొప్పుల:**
మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం గ్రామ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన మహిళలందరికీ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు జొన్నగోని నర్సింహులు మాట్లాడుతూ“తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ముఖ్యంగా పేద మహిళలకు చీరల పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ భావం స్పష్టమవుతోంది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు అందరికీ చేరేలా మనం కలిసి పనిచేయాలి” అని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మంచినీళ్ల సురేష్, సీనియర్ నాయకులు బైరి నరేష్ గోరంతల వీరన్న, పలుచని రమేష్,తాటి శ్రీనివాస్ మంచినీళ్ల వెంకటస్వామి, గొలుసులు రాజు, పలుచని పరమేశ్వర్ అంకం రాజు పురుమాని రమేష్,సీసీ రాములు అంగన్వాడి కార్యకర్తలు రమ, రజిత, ఆశ వర్కర్ స్వప్న, మహిళా సంఘం సభ్యులు రాజలక్ష్మి,రేణుక రమ్య మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# తరిగొప్పుల మండలంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విస్తృత పర్యటన

- మండలంలో పలు శాఖలపై కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యక్ష తనిఖీలు

-ఇందిరమ్మ చీరల పంపిణీలో ప్రతి మహిళకు చీరలు అందేలా ఆదేశాలు

- ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఐకేపీ కేంద్రాలకు కలెక్టర్ హెచ్చరికలు

-మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కలెక్టర్ సందేశం

-దిక్సూచి హెల్త్ క్యాంప్‌లో విద్యార్థుల హెల్త్ కార్డులు, పరీక్షల పురోగతి పరిశీలన

ప్రజాజ్యోతి న్యూస్/నవంబర్ 24, తరిగొప్పుల: సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తరిగొప్పుల మండలంలో విస్తృత పర్యటన చేపట్టి పలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమంలో పాల్గొని, నర్సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న పంపిణి విధానాన్ని పరిశీలించారు. ప్రతి మహిళకు చీరలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీకి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.తదుపరి అబ్దుల్‌నగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, పలు రికార్డులు పరిశీలించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఏ రోజుకి వచ్చిన ధాన్యాన్ని అదే రోజున తేమ శాతం పరీక్షించి వెంటనే కొనుగోలు చేయాలి అని స్పష్టం చేశారు. అనవసరంగా ధాన్యం నిల్వ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రంలో సమస్యలు ఏమన్నా ఉన్నాయా అని రైతులని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అదే గ్రామ పంచాయతీలో జరుగుతున్న చీరల పంపిణి కార్యక్రమంలో కూడా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు గౌరవం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ పంపుల ఏర్పాటు ద్వారా మహిళలు యజమానులుగా ఎదగడానికి ప్రభుత్వం విస్తృత సహకారం అందిస్తోందని తెలిపారు. పేద కుటుంబాలకు



ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది అని వివరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని మహిళలు పొదుపును అలవాటు చేసుకోవాలని, వ్యాపార లక్షణాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.చివరగా కేజీవీబీని సందర్శించిన కలెక్టర్, మధ్యాహ్న భోజనానికి ఉపయోగించే సరుకులు, వంటగది పరిశుభ్రత, మెనూ ప్రకారంగా భోజనం అందిస్తున్న విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. సరుకులను ఎప్పటికప్పుడు తాజాగా తెప్పించాలని ఆదేశించారు.దిక్సూచి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన హెల్త్ క్యాంప్‌ను కూడా పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు హెల్త్ కార్డులు అందాయా?, అందులో సూచించిన పరీక్షలు పూర్తయ్యాయా? అని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వర్ధన్నపేట నవంబర్ 24 ప్రజా జ్యోతి : వర్ధన్నపేట మండలం, కొత్తపల్లి గ్రామంలో పి.ఏ.సి.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతును రాజుగా చూడడం, వ్యవసాయాన్ని పండుగలా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. రైతుబిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ రైతుల పక్షపాతిగా నిలుస్తారన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని హామీ ఇచ్చారు.రైతులు దళారుల చెరలో ఇరుక్కుపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం వరికి మద్దతు ధరతోపాటు ?500 బోనస్ అందజేస్తుందని చెప్పారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే



కాంటాలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మాజీ ఎఎంసీ చైర్మన్ కమ్మగోని స్వామి రాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుళ్ళ రవి, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి యాదగిరి గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లతీగల రవి, కొత్తపల్లి టెంపుల్ చైర్మన్ కమ్మగోని సుధాకర్ గౌడ్, తాళ్లపెల్లి బచ్చన్న గౌడ్, కొండేటి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో "ఇందిరా మహిళా శక్తి చీరెలు"పంపిణీ

**సంగెం,నవంబర్24(ప్రజాజ్యోతి):** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో సోమవారం రోజున మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి చీరెలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని,మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు.అందులో భాగంగా మహిళలకు అనేక పథకాలను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్నదని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిందని తెలిపారు.గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు,సొంత ఇల్లు లేని మహిళలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నదని ఆయన విమరించారు.ఇందిరమ్మ ఇళ్ల





లబ్ధిదారులుగా ఎంపికైన మహిళా గ్రూప్ సభ్యులకు ఆ గ్రూపుల ద్వారా రెండు లక్షల రూపాయల మేరకు రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నామని చెప్పారు.మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే ప్రభుత్వం సంకల్పమన్నారు.అందుకే మహిళలకు ఆర్థికాభివృద్ధికి,వారి ఉన్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిసి కృష్ణమూర్తి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దబ్బేట సారంగం,నాయకులు వేల్పుల రాజు,సంపత్,పంచాయితీ కార్యదర్శి సుంకరి శ్రావణి,సిఏ నూర సుహాసిని,ఆశా కార్యకర్త మరియా,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జంగిలి శమంతకమణి కుటుంబానికి వీరమల్ల ప్రకాష్ రావు పరామర్శ

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్24:** గణపురం మండల కేంద్రానికి చెందిన దివంగత మాజీ ఎంపీపీ జంగిలి గోవిందరావు సతీమణి జంగిలి శమంతకమణి ఇటీవల మృతి చెందగా సోమవారం తెలంగాణ మాజీ జలవనరుల చైర్మన్ విరమళ్ల ప్రకాష్ రావు వరంగల్ జిల్లా టిఆర్పి నాయకులు వారి కుమారులైన మాజీ సర్పంచ్ జంగిలి వెంకటేశ్వరరావు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు జంగిలి శ్రీనివాసరావు లను పరామర్శించారు. అదే విధంగా వరంగల్ జిల్లా టీఆర్పి అధ్యక్షుడు పెండేల సంపత్ జిల్లా నాయకులు గణపురం మండల మున్నూరుకాపు సంఘము అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ సిరంగి బిక్షపతి సిరంగి రాజేశ్వర్ చెరుకు నర్సింగం పుప్పాల రామారావు రావు పాశిగంటి లింగయ్య రాజు కిష్టస్వామి వారి కుటుంబన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# నూతన డీసీపీ ను కలిసిన మట్వాడా ఇన్స్పెక్టర్

**వరంగల్ సిటీ, నవంబర్ 24(ప్రజాజ్యోతి):**వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ గా దారా కవిత ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిసిపిని మట్టేవాడ ఎస్.హెచ్.ఓ ఎన్ కరుణాకర్ రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మట్వాడ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.





# మృతుల కుటుంబానికి ఇమ్మానియేల్ రాజ్ పరామర్శ

**ప్రజా జ్యోతి స్టేషన్ ఘనపూర్నవంబర్ 24:**స్టేషన్ ఘనపూర్ ఎస్సీ కాలనీ కి చెందిన సింగపురం లక్ష్మి ఇంటివల మరణించగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి సింగపురం ఇందిరమ్మ కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ సోమవారం వారి నివాసానికి వెళ్లి లక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ నియోజకవర్గ కార్యదర్శి నారగొని పద్మగారు,జాఫర్గడ్ మండల సీనియర్ నాయకులు సాల్మన్ రాజ్ ,యువనాయకులు సింగపురం ప్రతిష్ సింగపురం అభిలాష్,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ఆడపడుచులకు చీరల పంపిణీ

**పలిమెల నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఆడపడుచులకు సోమవారం రోజున చీరల పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా " మహిళల ఉన్నతి - తెలంగాణ ప్రగతి" కార్యక్రమం కింద ఆడపడుచులకు చీరల పంపిణీలో భాగంగా మండల కేంద్రంలోని ఇంద్ర క్రాంతి పథం కార్యాలయంలో మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల గ్రూపుల మహిళలకు చీరాల పంపిణీనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి పవన్, మండల సమాఖ్య అధ్యక్షులు స్వరూప, ఏపీఎం రాంబాబు, మహిళా గ్రూపు సంఘాల అధ్యక్షులు, మహిళలు పలువురు పాల్గొన్నారు.

